## క్లుప్తంగా

### వైభవంగా గోదాదేవి కల్యాణం



గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

**కంచరపాలెం:** జీవీఎంసీ 56వ వార్డు గొల్ల కంచరపాలెంలోని శ్రీకృష్ణమందిరంలో సోమవారం గోదా రంగనాథుల కల్యాణం నేత్ర పర్వంగా నిర్వహించారు.ఆలయ మండపంలో అర్చకులు వేమకోటి ఆంజనేయశర్మ గోదాదేవికి-రంగనాయకకు కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు పల్లా ఎర్నికుమార్, కొయ్య జగదీష్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. నక్కెళ్ల సంతోష్‌కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు కొయ్య శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి నైదాన సురేష్‌కుమార్, కోశాధికారులు నమ్మి జ్యోతివెంకట సాయిశంకర్, నమ్మి నాగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### రెల్లి కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి



కొట్నాన రవి

**సింధియా:** జీవీఎంసీ 63వ వార్డు కాకరలోవ గ్రామానికి చెందిన కొట్నాన రవి రాష్ట్ర రెల్లి కుల అభివృద్ధి సంఘం అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెల్లి కుల సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### సందట్లో సడేమియా



ప్రకాష్‌నగర్‌లో రోడ్డుకులడ్డంగా వేసిన నిర్మాణ సామగ్రి

**మల్కాపురం:** జీవీఎంసీ 61వ వార్డు ప్రకాష్‌నగర్‌లో ఓ ఇంటి యజమాని నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నాడు. తీసుకున్న ప్లాన్ ఒకటి చేస్తున్న నిర్మాణం మరోలా ఉంది.అంతే కాకుండా నిర్మాణ సామగ్రి రోడ్డుపై వేసి రాకపోకలకు ఆటంకం కలిగించాడు. వరుస సెలవులు కావడంతో సందట్లో సడేమియా అన్నట్టు జోరుగా పనులు చేపడుతున్నాడు.

### ఘనంగా శోభన్ బాబు జయంతి



కీర్తి శిఖరం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సంఘ సభ్యులు

**గోపాలపట్నం:** తెలుగు చిత్ర సోగ్గాడు శోభన్ బాబు జయంతిని సోమవారం శోభన్‌బాబు సేవా సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. సేవా సంఘం అధ్యక్షుడు నందవరపు సోములు మాట్లాడుతూ చిత్రరంగంలో స్వయం కృషితో ఉన్నత స్థాయికి చేరిన గొప్ప నటుడు శోభన్‌బాబు అన్నారు. 1965 నుంచి 1985 వరకు 42 చిత్రాలు వందరోజులు ఆడి రికార్డు సృష్టించాయన్నారు. ఈ సందర్భంగా కీర్తి శిఖరం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో చందు సుబ్బారావు, గొరకల రామదాసు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

**ఉక్కునగరం:** స్థానిక సెక్టార్-1లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం గిరి ప్రదక్షిణ వైభవంగా జరిగింది. పౌర్ణమి సందర్భంగా ఉదయం ఆరు గంటలకు ప్రారంభించిన గిరి ప్రదక్షిణలో గోవింద నామస్మరణ మార్మోగింది. ఆలయ అర్చకులు భావనారాయణ స్వామి, మనోజ్ స్వామి, హరినారాయణ స్వామి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# భోగి సందడి

సంప్రదాయ దుస్తుల్లో మహిళలు.. అంగళ్లలో సుందరంగా రంగు రంగుల రంగవల్లులు..వాటిపై గొబ్బెమ్మలు గోబి పూలతో వీధులు భోగి రోజు సుందరంగా దర్శనమిచ్చాయి. దీనికి తోడు భోగి మంటల చుట్టూ కుటుంబ సభ్యులు కొలువు దీరి సంతోషాలు పంచుకున్న ఆ దృశ్యాలు ముచ్చటగొలిపాయి. సోమవారం భోగి పండగ సందర్భంగా మంటల చుట్టూ విరబూసిన కలువుల్లా, కువకులాడే గోరింకల్లా యువతులు, సంప్రదాయ దుస్తుల్లో యువకులు సందడి చేశారు.

- గోపాలపట్నం





గోపాలపట్నం సింహాద్రి శోభా అపార్ట్‌మెంట్ వద్ద భోగి మంట కాగుతున్న స్థానికులు

- పలు వీధుల్లో భోగి మంటలు
- సంప్రదాయ దుస్తుల్లో యువతీ, యువకుల సందడి
- నేడు సంక్రాంతి సంబరాలు



శ్రీహరిపురం వద్ద హరిదాసు సందడి

పశ్చిమ నియోజకవర్గంలోని గోపాలపట్నం, ఎన్ఏడీ, మల్కాపురం, సింధియా ప్రాంతాల్లో భోగి పండగను ఘనంగా నిర్వహించారు. ప్రతి వీధిలో భోగి మంటలు వేసి సాంప్రదాయ దుస్తులతో వేడుకలు చేసుకున్నారు. గోపాలపట్నం ప్రధాన రహదారి భోగి మంటలతో సుందరంగా మారింది. గంగిరెద్దులవారు... హరిదాసులు ప్రతీ ఇంటికి వెళ్లి తమ సాంప్రదాయాలను తెలియజేస్తూ ప్రజల నుంచి స్వయం పాకాన్ని స్వీకరించారు. వీధిలను సంక్రాంతి శోభ సంతరించుకునే విధంగా ముగ్గులతో అలంకరించారు. భోగి పండగను సంతోషంగా చేసుకున్నారు. మంగళవారం సంక్రాంతి సంబరాలకు సిద్ధమయ్యారు.



భోగి మంటలతో కమ్ముకున్న పొగ

**56,57 వార్డుల పరిధిలో..**

**కంచరపాలెం:** జీవీఎంసీ 56,57 వార్డుల పరిధిలో కంచరపాలెం, ఊర్వశికూడలి, ఐటీఐ జంక్షన్ 104ఏరియా, మర్రిపాలెం ప్రాంతాల్లో సోమవారం భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గొల్లకంచరపాలెం, దుర్గానగర్, గోకుల్‌నగర్, గౌరీనగర్, తుమ్మడపాలెం, ఆశవానిపాలెం, బాపూజీనగర్, శ్యామ్‌నగర్‌లో పిల్లల నుంచి పెద్దల వరకు సందడి చేశారు. ప్రజలందరూ భోగభాగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆయా గ్రామాల పెద్దలు కోరారు.



మల్కాపురం పల్లివీధిలో భోగి మంట వేసిన చిన్నారులు



లక్ష్మీ నగర్ ఎఫ్ బ్లాకులో..

**భోగి మంటలు.. ముత్యాల ముగ్గులు**

**విశాఖ విద్య:** భోగి మంటలతో సంక్రాంతి సందడి మొదలైంది. కనుమ రోజు కోలాహలంగా ముగియనుంది. సంక్రాంతి కళ ఉట్టిపడేలా ఇళ్ల ముందు అందమైన రంగువల్లికలు వేశారు. సోమవారం ఎన్ఏడీ సెంటర్‌లో భోగి సందడి కనిపించింది. జీవీఎంసీ 52వ వార్డు శాంతి నగర్‌లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కుటుంబ సమేతంగా భోగి మంట వేశారు. గంగిరెద్దులకు పూజలు చేసి, కానుకలను అందజేశారు. మర్రిపాలెం వుడా లే అవుట్ కాలనీ అసోయేషన్ ఆధ్వర్యంలో భోగి మంట వద్ద కాలనీ వాసులంతా సందడి చేశారు. కరాసలో భోగి పండగ కోలాహలంగా సాగింది. అదే విధంగా జీవీఎంసీ 90వ వార్డు కాకానినగర్, బుచ్చిరాజుపాలెం, గవరవీధి, ఏపీఎస్ఈబీ కాలనీ, లక్ష్మీనగర్ ఎఫ్ బ్లాక్ తదితర కాలనీల్లో భోగి మంటలు వేశారు.

**మల్కాపురం:** పారిశ్రామిక ప్రాంతంలో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. శ్రీహరిపురం వద్ద దున్న ప్రతాప్ అనే వ్యక్తి సంకాంత్రి సెట్ వేసి,హరిదాసు,డూ డూ బసవన్నను తీసుకు వచ్చి పండగ వాతావరణం తీసుకు వచ్చారు.

➡ మల్కాపురం నగరాల వీధి మజ్జి సోమేష్ దంపతులు గరిడీ నిర్వహించారు.

## విమానాశ్రయానికి సంక్రాంతి శోభ

**గోపాలపట్నం:** విశాఖ విమానాశ్రయానికి సంక్రాంతి శోభ వచ్చింది. టెర్మినల్‌కు వెళ్లే దారిలో పల్లె వాతావరణం ఉట్టిపడేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. అక్కడ ప్రయాణికులు సెల్ఫీలు దిగుతున్నారు. టెర్మినల్ భవనాన్ని అరటి చెట్లు, మామిడి తోరణాలతో అలంకరించారు.



సంక్రాంతి వైభవాన్ని చాటి చెప్పే అలంకరణ



90వ వార్డు కాకానినగర్‌లో భోగి సందడి



భోగి వేడుకల్లో 104 ఏరియా బాపూజీనగర్ ప్రజలు



బసవన్నకు పూజలు చేస్తున్న భక్తులు




శాంతినగర్‌లో కుటుంబ సమేతంగా భోగి మంట కాగుతున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

## కమ్మేసిన పొగ మంచు



మల్కాపురంలో దట్టంగా కురుస్తున్న మంచు



ఉదయం 8 గంటలకు మంచును దాటి వచ్చిన సూరీడు



యారాడ పార్కు వద్ద ఉదయం 7 గంటలకు..

**మల్కాపురం:** పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం పొగ మంచు కమ్మేసింది. ఉదయం 7 గంటలు అయినా లైట్లు వేసుకుని వాహనాలు నడపాల్సి వచ్చింది. చలి అంతగా లేకున్నా పొగ మంచుకు భోగి మంటల పొగ తోడవడంతో పారిశ్రామిక ప్రాంతంలో ఎటు చూసినా పొగే కనిపించింది.

## సింహగిరి..భక్త ఝరి



తలపై గుమ్మడికాయలు పెట్టుకుని స్వామికి సమర్పించేందుకు వస్తున్న మహిళలు



స్వామి దర్శనానికి క్యూల్లో బారులు తీరిన భక్తులు

**సింహాచలం:** భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం సింహగిరికి భక్తులు పోటెత్తారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి తొలిపంటను కానుకగా సమర్పించారు. వరి దుబ్బులు, బియ్యం, కూరగాయలు, నూనె, పాలు, పెరుగు, వెన్న, పంచదార, పప్పుదినుసులను భక్తిశ్రద్ధలతో అందించారు. కరవు కాటకాలు రాకుండా ఏటా తమ వ్యవసాయ క్షేత్రాలు ఫలాలనందించాలని స్వామిని వేడుకున్నారు. పలువురు గ్రామీణ ప్రాంతాల భక్తులు గరిడీ బృందాలతో తరలివచ్చి స్వామికి మొక్కుచెల్లించారు. ఉదయం ఐదు గంటల నుంచి మొదలైన భక్తుల రద్దీ సాయంత్రం వరకు కొనసాగింది. ఎటు చూసినా సింహగిరి భక్తజన సంద్రంగా మారింది. దర్శన క్యూలు, ప్రసాద విక్రయాల భక్తులతో కిక్కిరిశాయి. సింహగిరిపైన, సింహగిరి ఘాట్‌రోడ్డులోను ట్రాఫిక్ రద్దీ నెలకొంది.

## వైభవంగా ఊరేగింపు

**సింధియా:** జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీ రామాలయంలో ధనుర్మాసోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. భోగి పండగ పురస్కరించుకుని సీతారామ లక్ష్మణ సమేత హనుమాన్ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ ప్రధాన అర్చకుడు నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సూరిసత్యం, రవి, రమణ, శివ, రాము, అప్పారావు, గోవింద, పండు, కృష్ణ, శ్రీను, రాజేశ్వరి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



సీతారామ లక్ష్మణ సమేత హనుమాన్ విగ్రహాలను ఊరేగిస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు

## వీఆర్ఎస్ పత్రాలు భోగి మంటల్లో దహనం

**ఉక్కునగరం:** ఉక్కు పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉక్కు యాజమాన్యం విడుదల చేసిన స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (వీఆర్ఎస్) పత్రాలను దహనం చేశారు. ఉక్కు అడ్మిన్ కూడలి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణలో భాగంగానే వీఆర్ఎస్ జారీ చేశారని ఆరోపించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కంటే సెయిల్‌లో ఎక్కువగా సిబ్బంది ఉన్నప్పటికీ స్టీల్‌ప్లాంట్‌పై కక్షతో ఉక్కు మంత్రిత్వశాఖ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఇందులో భాగంగానే నాలుగు నెలలుగా జీతాలు అందించకుండా వేధిస్తున్నారన్నారు. కూటమి ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు డి. ఆదినారాయణ, జె. అయోధ్యరామ్, యు. రామస్వామి, రమణమూర్తి, కారు రమణ, డి. శ్రీనివాస్, వరసాల శ్రీనివాస్, తొడన్న, ఎ. అప్పారావు, లక్ష్మణరావు, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.



ఉక్కు అడ్మిన్ కూడలి వద్ద వీఆర్ఎస్ పత్రాలను దహనం చేస్తున్న నాయకులు

## భోగి మంటల్లో కరెంట్ బిల్లులు

**అక్కిరెడ్డిపాలెం:** విద్యుత్ చార్జీలతో సామాన్య ప్రజల నడ్డివిరిచిన కూటమి సర్కార్ తీరును నిరసిస్తూ కమ్యూనిస్ట్ నాయకులు 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో భోగి మంటల్లో కరెంట్ బిల్లులను దహనం చేశారు. సోమవారం భోగి సందర్భంగా రామాలయం ఎదుట గ్ భోగి మంటల్లో బిల్లులు తగుల బెట్టారు. పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమండ్ చేశారు.



భోగి మంటలో కరెంట్ బిల్లు దహనం చేస్తున్న కమ్యూనిస్ట్ నాయకులు

## ఒక పక్క సందడి...మరో పక్క అలజడి

- గోపాలపట్నం బీఆర్‌టీఎస్ రోడ్డులో ముగ్గుల పోటీలు
- సప్తగిరి జంక్షన్ నుంచి గోపాలపట్నం వరకు రహదారి బంద్
- ఇతర ప్రాంతాల ప్రయాణికులకు తిప్పలు

**గోపాలపట్నం:** గోపాలపట్నం నడి రోడ్డులో సంక్రాంతి సంబరాలు నిర్వహించడంతో అంతా ఇబ్బందులు పడ్డారు. పండగకు స్వగ్రామాలకు వెళ్లే వారు ట్రాఫిక్‌లో చిక్కుకుని అవస్థలు పడ్డారు. పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు( గణబాబు) ఆధ్వర్యంలో గోపాలపట్నం బీఆర్‌టీఎస్ ప్రధాన రహదారిలో సోమవారం మధ్యాహ్నం ముగ్గులు పోటీలు నిర్వహించారు. అయితే మధ్యాహ్నం ఒంటి గంట నుంచే ఈ రహదారిని బ్లాక్ చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్ఏడీ నుంచి సింహాచలం వెళ్లే రహదారిలో ప్రయాణికులు నరకం చూశారు. ఆర్టీసీ బస్సులు ఆగడంతో ట్రాఫిక్ పద్మ వ్యూహాన్ని తలపించింది. వస్త్ర దుకాణాలకు వచ్చేవారు రోడ్డు దాటడానికి చాలాసేపు వేచి ఉండాల్సి వచ్చిందని వాపోయారు. గోపాలపట్నం పరిధిలో ఖాళీ ప్రదేశాలు ఉన్నా ప్రచార యావతో రోడ్డుపై పట్టారని విమర్శిస్తున్నారు. గోపాలపట్నం హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తే ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని.. ఎవరికీ ఇబ్బంది ఉండేదని కాదని స్థానికులు చెబుతున్నారు.



ముగ్గులు పోటీల్లో పాల్గొన్న వారికి సూచనలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు



సర్వీస్ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు బీఆర్‌టీఎస్ రోడ్డులో సంబరాలు

**బహుమతుల అందజేత**

ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండో బహుమతిగా రూ.5వేలు, మూడో బహుమతిగా రూ.3వేలు గణబాబు అందించారు. కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## కనుల పండువగా గోదాదేవి కల్యాణం



పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

**మల్కాపురం:** ధనుర్మాసం సందర్భంగా 61వ వార్డు మల్కాపురం నగరాలవీధిలోని సీతారామాలయంలో నెల రోజుల నుంచి గోదాదేవి పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలు ముగింపు సందర్భంగా సోమవారం గోదా రంగనాథుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వరస్వామి,గోదాదేవిలను పల్లకిలో అధిష్ఠంపజేసి ఊరేగించారు. కార్యక్రమంలో ఇంటక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవల్లి నాగభూషణం,టీడీపీ వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేష్‌తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.